# జెండా ఆవిష్కరించి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ..!

గోదావరిఖని, ఆగస్టు 15 (వాయిస్ టుడే) శివాజీ నగర్ భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో. మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు సోమారపు సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ గోదావరిఖని మెయిన్ చౌరస్తాలొ భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి మెయిన్ చౌరస్తాలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసిన సోమరపు సత్యనారాయణ రావుల రాజేందర్ వారు మాట్లాడుతూ వందల మంది స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల వల్ల మనకు స్వతంత్రం లభించింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క పరిపాలనను భారతదేశం యొక్క అభివృద్ధిని ప్రపంచ దేశాల కొనియాడేటట్టు చేసిన గొప్ప వ్యక్తి మన గౌరవనీయులు నరేంద్ర మోడీ అని వారు అన్నారు మన దేశ స్వతంత్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని దేశ ద్రోహులు సంస్థలు చూస్తున్నాయి. కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ పి మల్లికార్జున్ రామగుండం నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి పిడుగు కృష్ణ ముదిరాజ్ సోమరపు లావణ్య అరుణ్ కుమార్ దుబాసి లలిత మల్లేష్. కోదాటి ప్రవీణ్. మంచి కట్ల బిక్షపతి జక్కుల నరహరి మాజీ కౌన్సిలర్ ఆరేదేవకర్ణ. మాతంగి రేణుక. దేవిడ్ రాజ్. చంద్రశేఖర్ గౌడ్. అందే రాజ్ కుమార్. అజీమ్. వీరన్న సాగి కిషన్ రావు. మామిడి వీరేశం. మంద శ్రీనివాస్ ముదిరాజ్ .శీతకారి చంద్రశేఖర్. భాష బోయిన వాసు. బుంగ మహేష్. బండి రాము. అహంకారి భరత్. పంగా రవి. మామిడి సంపత్ బూడిద రమేష్. నూనె శ్రీకాంత్. ఎయిర్టెల్ సునీల్. సురేందర్.ఇతురాజ్ సురేష్. తిప్పారపు సుదర్శన్. దాసరి కిషోర్ పటేల్. శ్రావణ్. రాజనర్స. కన్నూరి భాస్కర్. శివకుమార్. జెమిని ఐలయ్య. కడారి సురేష్. వినయ్. సంఘ జగన్. పాల్గొన్నారు.

## రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో..

పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 15 (వాయిస్ టుడే) స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో రామగుండం తహశీల్దార్ కార్యాలయము రామగుండం తహశీల్దార్ జి. కుమార స్వామి పోలీస్ వారిచే గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది అనిల్ రెడ్డి ఏ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ అనిల్ కుమార్

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 15 (వాయిస్ టుడే) రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ బంగి అనిల్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సంధర్భంగా ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను "నేషన్ ఫస్ట్ – ఆల్వేస్ ఫస్ట్ " అనే థీమ్ తో జరుపు కోవడం వెనుక ముఖ్యోద్దేశ్యం ఇదేనని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన గాంధీ , నెహ్రూ , పటేల్ వంటి సమర యోధుల ఆశయాలు నెరవేర్చి దేశాన్ని ముందంజలో ఉంచాలని అన్నారు. వజ్రోత్సవాల ముగింపు సంధర్భంగా ముఖ్యమంత్రి కె సి ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగుర వేసి దేశ భక్తి చాటుకోవాలని అన్నారు. ఇందు కోసం రామగుండం నగరంలో 21 వేల జాతీయ జెండాలను పంపిణీ చేశామని అన్నారు.

## అబ్బురపరిచిన విస్డం స్వాగతోత్సవ్ - 2023

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని స్థానిక శివాజీ రెడ్డి గార్డెన్ లో విస్డం హై స్కూల్ నిర్వహించిన స్వాగతోత్సవ్ – 2023 కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి. 2023 24 విద్యా సంవత్సరంలో పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు బడుగు భూమేష్ మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం దేశభక్తి పిల్లలకు అవసరమన్నారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బోండ్ల రాజేందర్ పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర గురించి చాలా గొప్ప దేశభక్తుల చరిత్రల ఆధారంగా వర్ణిస్తూ నేటి కాలంలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రోజంతా విద్యార్థుల అనుభవాలు ఆటలు, పాటలు, నృత్యాలతో ఆనందంగా గడిపారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి డైరెక్టర్ నివేదిత రెడ్డి గిరిదవార్ పద్మయ్య మరింగంటి రామకృష్ణ ఆచార్యులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా విద్యార్థులకు 2,50,000 విలువగల నోటుపుస్తకాలు పంపిణీ చేసిన రేసు సత్తిరెడ్డి తనయులు

చేవెళ్ల...ఆగస్టు 15(వాయిస్ టుడే) శంకర్పల్లి మండలం మహారాజ్ పేట్ శ్రీ రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, శ్రీ రేసు సత్తిరెడ్డి తనయులు మహేందర్ రెడ్డి హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు మరియు శ్రీ రేసు రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చైర్మెన్ గారి తరపున పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ శ్రీ భద్రి,శ్రీకాంత్ గారి ద్వారా విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు నోట్ బుక్స్,రాత పుస్తకాలు,ప్యాడ్స్ మరియు వివిధ రకాల విద్యకు సంభందించిన వస్తువులు బహుకరించడం జరిగింది.

77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకు గాను గ్రామ సర్పంచ్ శ్రీ దోసాడా.నర్సింహా రెడ్డి గారు ముఖ్య అతిథిగా వచ్చి ,గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇలాంటి సేవలు అందించడం చాలా మంచి పరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవన జ్యోతి,తాహేర్ అలి,వార్డ్ మెంబర్ గడ్డం.రవీందర్, ఎంపిటిసి తనయులు తొండ.రవీందర్, గ్రామస్తులు సంతోష్,కృష్ణ,ఉపాధ్యాయులు సరిత, సంగీత,పుష్పాలత,సుమతి, అశోక్, బాలరాజ్, రాజేందర్ రెడ్డి, అనసూయ, రవీందర్ రెడ్డి, కృష్ణ, రియాజ్, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గా శంకరోళ్ల రవికుమార్

మక్తల్ ఆగస్టు 15 (వాయిస్ టుడే) బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం వర్కుర్ గ్రామానికి చెందిన శంకరోల్ల రవికుమార్ ను నియమించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆలె భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. రవికుమార్ మాట్లాడుతూ పార్టీని అధికారంలో తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తూ తన వంతు కృషి చేస్తానని, మక్తల్ నియోజకవర్గ సమస్యలపై పోరాడుతానని చెప్పారు.రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , డాక్టర్ కే.లక్ష్మణ్ ,ఈటల రాజేంద్ర , ఓ బి సి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ , జిల్లా అధ్యక్షుడు పడాకుల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు శ్రీ నాగూరావు నామోజీ , మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్నే స్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ అధికారి గంగుల సంతోష్ కుమార్

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండల అభివృద్ధి అధికారిగా పురపాలక కమిషనర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న గంగుల సంతోష్ కుమార్ కు ఉత్తమ అధికారిగా ప్రశంసిస్తూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. సమర్థవంతంగా రెండు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను మండల వాసులు, అధికారులు అభినందించారు.

## అమరవీరుల త్యాగఫలం బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం

అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని టి ఎన్ జి ఓ కార్యాలయంలో ఘనంగా 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. సామాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజుని పురస్కరించుకుని స్థానిక తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘ భవనం లో జాతీయ జెండా ను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో అధ్యక్షులు శ్రీ. వెల్మల ప్రభాకర్ జిల్లా కార్యవర్గం మరియు పలు యూనిట్ ల అధ్యక్ష / కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాక

### పండగ వాతావరణంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) ఆగస్టు 15 ;ు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం మేయర్ కావ్య డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తాలు ముందుగా భారత్ మాత మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం అంబరాన్ని అంటే సంబరాలతో త్రివర్ణ పతాకాన్ని గగన వీధికి ఎగరవేసి జాతీయ గీతాన్ని స్మరించి గౌరవ వందనాలు సమర్పించి స్వీట్లు పంచి పండగ వాతావరణాన్ని నెలకొల్పారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు ఉద్యమకారులు బి ఆర్ ఎస్ నాయకులు నాయకీ మనులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## త్రివర్ణ పతాకాని ఆవిష్కరించిన సిపి రెమా రాజేశ్వరి

గోదావరిఖని, ఆగస్టు 15 (వాయిస్ టుడే) రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ రెమారాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి) స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా సిపి మాట్లాడుతూ...ఈ నూతన కమీషనరేట్ పోలీస్ కార్యాలయ భవనం ప్రారంభం చేసిన తర్వాత స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం మొదటిసారి. భవిస్యత్తు లో కూడా ఈ కమిషనరేట్ లో పని చేసెటువంటి అధికారులు కూడా చాలా గొప్పగా పని చేస్తూ వాళ్ళ యొక్క ప్రొఫెషనల్ అండ్ పర్సనల్ లైఫ్ లో మంచి విజయ0 సాధించాలని, ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ హుల్ హాక్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు ,స్పెషల్ బ్రాంచ్ ,సిసిఆర్బి ,టాస్క్ ఫోర్సు ఇన్స్పెక్టర్స్ ,సిఐ లు ఆర్ఐ లు, సిపిఓ,ఎఆర్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బందిపాల్గొన్నారు.

## జిల్లాలో జాతీయ జెండా ఎగర వేసిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, ఆగస్టు 15 (వాయిస్ టుడే న్యూస్) పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టి కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చందర్ పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చిన సిఎం కేసీఆర్ ని హ్యాట్రిక్ సిఎం గా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లిజిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## పాండిచ్చేరి స్వాతంత్ర వేడుకలలో తెలంగాణ యువ కళాకారులు

రాయికల్ (వాయిస్ టుడే) భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మరియు సౌత్ జోన్ కల్చర్ సెంటర్ తంజావూరు వారి ఆహ్వానం మేరకు పాండిచ్చేరి కరైకల్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్రం తరఫున 18 మంది యువ కళాకారులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమం జరపడానికి ప్రత్యేకత ఫ్రెంచ్ ప్రభుత్వం నుండి విజయవంతమైన స్వాతంత్ర్యం పొందిన తరువాత, పాండిచ్చేరి ఆగస్టు 15 నుండి 17 వరకు స్వేచ్ఛ మరియు విముక్తి దినాలుగా జరుపుకుంటుంది. ఈ రోజుల్లో పాండిచ్చేరి మొత్తం సందడిగా మారుతుంది, పాండిచ్చేరి యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబించే సంగీతం మరియు వినోదం 24 గంటల్లో ఉంటుంది. ఈ రోజుల్లో మనం పాండిచ్చేరిని సందర్శిస్తే, పాశ్చాత్య మరియు తూర్పు సంస్కృతి మరియు సంప్రదాయాల యొక్క అద్భుతమైన ప్రదర్శనను ఒకే పైకప్పు క్రింద చూడవచ్చు. ఇందులో భాగంగా తెలంగాణ జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగ శేఖర్ నేతృత్వంలో యువ కళాకారులు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెందిన భూక్య గంగాధర్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంప్రదాయం అయినటువంటి బంజారా నృత్యం తెలంగాణ బతుకమ్మ మరియు బోనాలు ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి యువ కళాకారులు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు నికిత సుజాత అక్షిత కావేరి సాహితి అంజలి అనూజ నవ్య మనిషా శివాని మాస్టర్ చక్రి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన డోలక్ రాజు ప్యాడ్ వెంకన్న డప్పు మహేష్ డప్పు అజయ్ డప్పు ఆదిత్య తదితర యువ కళాకారులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమం అక్కడి రాష్ట్ర మంత్రివర్యులు చంద్ర ప్రియాంక మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ కల్చరల్ మరియు ట్రాన్స్పోర్ట్ మంత్రి గారు జెండాను ఎగురవేసి తదానంతరం మధ్యప్రదేశ్ హర్యానా కేరళ రాష్ట్ర సంప్రదాయ నృత్యాలతో పాటు మన తెలంగాణ సాంప్రదాయమైనటువంటి బంజారా డాన్స్‌ని ప్రదర్శించడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాయికల్:(వాయిస్ టుడే) రాయికల్ మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాయికల్ పట్టణంలోని వివేక వర్ధిని,ప్రగతి విస్డం ,విశ్వశాంతి తదితర పాఠశాలల విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు ఆకట్టు కున్నాయి. తాహాసిల్దార్ కార్యా లయంలో తాహాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, పురపాలక సంఘంలో చైర్మన్ మోర హాన్మండ్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్ సంధ్యారాణి, మరియు పోస్ట్ ఆఫీస్, వ్యవసాయ శాఖ తదితర కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్, ఏ ఈ పంచాయితీ రాజ్ ప్రాసాద్ ఏ ఓ ముక్తీశ్వర్ వైస్ ఛైర్మన్ గంధ్ర రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపల్లి రాణి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, శ్రీరాముల సువర్ణ, భారాస పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) ఆగస్టు 15 ;ు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన బస్తాండు మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ఎమ్మార్పీ ఎస్ నాయకులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జవహర్ నగర్ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్ పలువురు ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం సమర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామచందర్ కో ఆప్షన్ సభ్యులు గండి నరసయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నాపురం యాదయ్య కొమ్ము ఆనందం గండి యాదయ్య నడిమిటి యాదయ్య హీరోళ్ళ మల్లేష్ పులిపాక తిరుపతి గండి సాయికుమార్ గుర్రం లక్ష్మయ్య పార్నంది రాజు నగేష్ పాల్గొన్నారు.